సాక్షి శ్రీకాకుళం

ఆదివారం । 18 । జూన్ । 2023



పతకాలతో గుర్తింపు

పోలీసులకు సేవా పతకాలు అందజేశారు. నగదు పురస్కారాలు ఇచ్చారు.

- 8లో



వ్యక్తి అనుమానాస్పద మృతి

మెళియాపుట్టిలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

- 8లో

శ్రీకాకుళం జిల్లా ఉష్ణోగ్రతలు

మండలం	గరిష్ఠం	కనిష్ఠం
ఆమదాలవలస	39°	28°
ఇచ్ఛాపురం	39°	28°
పాతపట్నం	38°	28°
శ్రీకాకుళం	38°	27°

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

శ్రీకాకుళం జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 089422-27678 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
ఇచ్ఛాపురం	రూ. 930/-	శ్రీకాకుళం	రూ. 780/-
పలాస	రూ. 920/-	ఆమదాల వలస	రూ. 600/-
టెక్కలి	రూ. 810/-	ఎచ్చెర్ల	రూ. 680/-
పాతపట్నం	రూ. 745/-	నరసన్నపేట	రూ. 525/-

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500

వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

న్యూస్‌రీల్

ప్రాధాన్యత కేసులపై ప్రత్యేక శ్రద్ధ



నేర సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రాధిక

శ్రీకాకుళం క్రైమ్ : ప్రయారిటీ కేసులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఇన్వెస్టిగేట్ చేయాలని అధికారులను ఎస్పీ జీఆర్ రాధిక సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం జిల్లావ్యాప్తంగా ఉన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కరించే దిశగా.. తప్పు చేసిన నేరస్తులకు శిక్ష పడేలా సుమారు 520 కేసులు గుర్తించామన్నారు. సబ్ ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారుల నుంచి డీఎస్పీ స్థాయి అధికారులకు కేసుల పరిష్కారానికి అప్పగించామన్నారు. దర్యాప్తు విషయమై కీలక సూచనలు చేశారు. జాతీయ రహదారిపై నో పార్కింగ్ బోర్డులు పెట్టాలన్నారు. జగనన్నకు చెబుదాం ద్వారా వచ్చే ఫిర్యాదులపై శ్రద్ధ వహించి వాటిని పరిష్కరించాలని, రౌడీషీటర్లపై నిఘా పెట్టి వారు ఎలాంటి నేరాలకు పాల్పడకుండా కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు.

ప్రైవేటు కాలేజీల్లో మౌలిక వసతులు తప్పనిసరి



జ్ఞానజ్యోతి కళాశాలలో ల్యాబ్‌ను పరిశీలిస్తున్న ఆర్ఐఓ తదితరులు

నరసన్నపేట: ప్రైవేటు కాలేజీల్లో మౌలిక వసతులు ఉండాలని, అప్పుడే అనుమతులు ఇస్తామని ఆర్ఐఓ పి.దుర్గారావు అన్నారు. నరసన్నపేటలోని జ్ఞానజ్యోతి, శాంతా జూనియర్ కళాశాలలను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 76 ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఉన్నాయని, అందరూ తరగతుల నిర్వహణకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి అనుమతులు పొందుతారని అన్నారు. నిబంధనల మేరకు మౌలిక వసతులు ఉండాలని, నెలాఖరుకు తమ తనిఖీల నివేదికలు పైకి పంపిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేస్తున్నామన్నారు. ఆయన వెంట కమిటీ సభ్యులు తవిటినాయుడు, నారాయణ స్వామిలు ఉన్నారు.

21న అంతర్జాతీయ యోగా దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్ఓ మురళీకృష్ణ

శ్రీకాకుళం పాతబస్టాండ్: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఈ నెల 21న నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అధికారి పి.మురళీకృష్ణ వెల్లడించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఉదయం 6 నుంచి 8 గంటల వరకు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగా శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. కార్యక్రమంలో నగరంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు, వైద్య ఆరోగ్య శాఖ, పారా మెడికల్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు పాల్గొననున్నట్లు చెప్పారు. యోగా శిక్షణ కేంద్రాల వారు కూడా ఇందులో పాల్గొని యోగా వల్ల కలిగే ఉపయోగాలు గురించి వివరిస్తూ, యోగాసనాలు వేయిస్తారని పేర్కొన్నారు. ఈ ఏడాది వసుధైక కుటుంబం నినాదంతో యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డీఆర్ఓ తెలిపారు. సమావేశంలో ఆయుష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి.జగదీష్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.మీనాక్షి, మెప్మా పథక సంచాలకులు ఎం.కిరణ్ కుమార్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి, ప్రజారోగ్య అధికారి తదితరులు పాల్గొన్నారు.

సాధకులకు సత్కారం



- అట్టహాసంగా 'జగనన్న ఆణిముత్యాలు'
- టెన్త్, ఇంటర్ టాపర్లకు ప్రభుత్వం ఘన సన్మానం
- చదువుకు పేదరికం అడ్డు కాదు: స్పీకర్ తమ్మినేని
- విద్య, వైద్య రంగాలకు పెద్దపీట: మంత్రి సీదిరి



టెన్త్ టాపర్లతో స్పీకర్ తమ్మినేని, మంత్రి సీదిరి, ఎమ్మెల్యే రెడ్డి శాంతి, కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్

శ్రీకాకుళం న్యూకాలనీ:

ఉత్సాహవంతులకు కావాల్సినంత ప్రోత్సాహం లభించింది. సమర్థులకు సరైన సమయంలో సాయం దొరికింది. కార్పొరేట్ స్కూళ్లను తలదన్నేలా మార్కులు సాధించి వీధి బడుల విధిరాతను మార్చిన విజేతలను ప్రభుత్వం మనసారా సత్కరించింది. ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన కార్యసాధకులను ఇష్టంగా గుండెకు హత్తుకుంది. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో చదివి టాపర్లుగా నిలిచిన వారిని శనివారం సర్కారు సన్మానించింది. 'జగనన్న ఆణిముత్యాలు' పేరిట వీరిని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలోని కోడిరామ్మూర్తి స్టేడియం దరిలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళావేదికలో అభినందించారు. వివిధ ప్రభుత్వ మేనేజ్‌మెంట్లలో చదివిన 29 (ప్రథమ 10, ద్వితీయ 9, తృతీయ 10) మంది టెన్త్ టాపర్లను, అలాగే ఇంటర్మీడియెట్‌లో మేనేజ్‌మెంట్, గ్రూపుల వారీగా టాపర్లుగా నిలిచిన 18 మందికి సత్కరించి, నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు. టెన్త్‌లో జిల్లాస్థాయిలో మొదటి మూడుస్థానాలకు వరుసగా రూ.50వేలు, రూ.30వేలు, రూ.15వేలు, ఇంటర్మీడియెట్ టాపర్లకు గ్రూపుకు ఒకరికి చొప్పున రూ.50వేలు అందజేశారు. ఈ లెక్కన జగనన్న ఆణిముత్యాల జిల్లా టాపర్లకు రూ.18.20లక్షల నగదు బహుమతులు పంపిణీ చేశారు.

తలరాత మార్చేది చదువే: స్పీకర్ తమ్మినేని



కార్యక్రమంలో పాల్గొన్న తమ్మినేని సీతారాం మాట్లాడుతూ పేదల తలరాత మార్చేది చదువు ఒక్కటేనని అన్నారు. చదువుకు పేదరికం ఇక అడ్డు ఉండకుండా సీఎం వైఎస్ జగన్ చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. ప్రపంచంతో మన రాష్ట్ర, జిల్లా విద్యార్థులు పోటీపడాలని భావించి సీబీఎస్‌సీ సిలబస్‌లు, ఇంగ్లిష్ మీడియంలో విద్య, బైజూస్ కంటెట్‌తో బోధన, ఉచిత ట్యాబ్‌ల పంపిణీ, జాతీయ విద్యావిధానాన్ని పక్కాగా అమలు చేయడం వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు.

స్ఫూర్తిదాయకం: మంత్రి సీదిరి



రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో ఎదిగేందుకు 'జగనన్న ఆణిముత్యాలు' స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని అన్నారు. పేదలకు ఉచితంగా అందించాల్సిన విద్య, వైద్య రంగాలను గత ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని, ఈ ప్రభుత్వంలో మాత్రం వాటికే పెద్దపీట వేశారని తెలిపారు. జిల్లా విద్యార్థులు అన్ని పరీక్షల్లోనూ అదరగొడుతున్నారని మెచ్చుకున్నారు. ఇలాంటి ఘనతను సాధించిన జిల్లా అంటే రాష్ట్ర ముఖ్యమంత్రికి కూడా మమకారం ఎక్కువని అన్నారు.

దేశం మనవైపే చూస్తోంది: ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ విద్య, వైద్య రంగాల్లో ముఖ్యమంత్రి జగన్ తీసుకొచ్చిన బృహత్తరమైన కార్యక్రమాలు, పథకాలతో అద్భుతమైన ఫలితాలు సాధ్యపడుతున్నాయన్నారు. దేశం మొత్తం ఏపీ వైపు చూస్తోందని అన్నారు.

విద్యా వ్యవస్థలో సమూల మార్పులు: కలెక్టర్

కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ మాట్లాడుతూ జగనన్న ఆణిముత్యాల పేరిట నాలుగు దశలుగా విద్యార్థులకు సత్కారాలు చేశామన్నారు. ఈ నెల 20న విజయవాడలో సీఎం జగన్ చేతులమీదుగా రాష్ట్రస్థాయి టాపర్లకు సన్మానాలు ఉంటాయన్నారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చుతున్న సీఎం జగన్ చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు.



హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

జీవితాంతం రుణపడి ఉంటా



మాలాంటి కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను అందిస్తున్న మా జగన్ మామయ్యకు జీవితాంతం రుణపడి ఉంటాం. మాలాంటి పేద కుటుంబానికి రూ.50 వేలు ఇవ్వడం ఎంతో సాయంగా ఉంటుంది. మా ప్రిన్సిపాల్ కోట ప్రకాశరావు ఎంతగానో ప్రోత్సహించారు.

– కొర్లాపు మీనాకుమారి, ఇంటర్మీడియెట్ బైపీసీ టాపర్ (981 మార్కులు,జీజేసీ టెక్కలి)

రూపాయి ఖర్చు లేకుండా చదువు..



రూపాయి ఖర్చు లేకుండా ఈ రోజు ప్రభుత్వ బడుల్లో విద్యను అందిస్తున్న సీఎం జగన్ మామకు ఏమిచ్చినా రుణం తీరదు. అమ్మఒడి, విద్యాకానుక, నాడు–నేడు, గోరుముద్ద, రాగీమాల్ట్, చిక్కీ వంటివి అందిస్తున్నారు. గతంలో ఎప్పుడూ ఇలాంటివి పథకాలు మాకు అందలేదు.

– గొలివి ప్రేమ సఖి, ఏపీ మోడల్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ టాపర్ (584 మార్కులు,ఈదుపువలస)

కార్యక్రమంలో ముందుగా నృత్య శిక్షకులు నీరజసుబ్రహ్మణ్యం శిష్య బృందం చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియెట్ విద్య జిల్లా అధికారి కోట ప్రకాశరావు, ఆర్ఐఓ ప్రగాడ దుర్గారావు, జిల్లా విద్యా శాఖాధికారి ఎస్.తిరుమల చైతన్య, సమగ్ర శిక్ష ఏపీసీ డాక్టర్ రోణంకి జయప్రకాష్, డిప్యూటీ ఈఓ గార పగడాలమ్మ, అసిస్టెంట్ కమిషనర్ లియాఖత్ అలీఖాన్, డీసీఈబీ సెక్రటరీ ఆర్.రాజేంద్రప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళలను వేధిస్తే కఠిన చర్యలు



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా

శ్రీకాకుళం పాతబస్టాండ్: మహిళలను వేధించకూడదని, అలాంటి కేసుల్లో చట్టాలు కఠినంగా ఉంటాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. జిల్లా కోర్టులో శనివారం సమావేశం నిర్వహించారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013పై జిల్లా కోర్టులోని మహిళా ఉద్యోగులకు అవగాహన కల్పించారు. మహిళా ఉద్యోగులు తమపై జరిగిన వేధింపుల పై ఫిర్యాదు చేయాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013ను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

'గ్రామీణుల జీవన ప్రమాణాలు మెరుగుపడాలి'



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ నవీన్

శ్రీకాకుళం పాతబస్టాండ్: సంసద్ ఆదర్శ్ గ్రామ్ యోజన (ఎస్ఏజీ) ద్వారా ఆదర్శ గ్రామ ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడాలని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్ జిల్లా అధికారులకు పిలుపునిచ్చారు. సంసద్ ఆదర్శ్ గ్రామ్ యోజన పథకం ద్వారా జిల్లాలో ఎంపికైన ఆదర్శ గ్రామాల్లో చేయాల్సిన ప్రణాళికపై జేసీ అధ్యక్షతన శనివారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రజల ఆర్థిక, సామాజిక అభివృద్ధి, సుపరిపాలన దిశగా ప్రణాళికలు వేయాలన్నారు. ఎంపీడీఓలు, ఈఓపీఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు కీలక భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. సోంపేట మండలం ఇసకలపాలెం, పలాస మండలం గురుదాసుపురం, కొత్తూరు మండలం కుద్దిగాం, శ్రీకాకుళం మండలం నైరా, పొందూరు మండలం తండ్యాం ప్రాంతాల్లో ఈ ప్రణాళికలను అమలు చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి ఆర్.వెంకటరామన్, ముఖ్య ప్రణాళికాధికారి వీఎస్ఎస్ లక్ష్మీ ప్రసన్న, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. మీనాక్షి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంతుచిక్కని వ్యాధి..

అంతులేని బాధ



వ్యాధి రాక ముందు బాలుడు



వ్యాధి వచ్చిన తర్వాత..

- వింతవ్యాధితో బాధ పడుతున్న చిన్నారి
- చికిత్స కోసం డబ్బుల్లేక అల్లాడిపోతున్న తల్లిదండ్రులు
- దాతలు ఆదుకోవాలని వేడుకోలు

జి.సిగడాం:

పదేళ్ల కుర్రాడు. స్నేహితులతో చక్కగా ఆడుకుంటూ, రోజూ స్కూల్‌కు వెళ్తూ ఉత్సాహంగా ఉండేవాడు. ఏమైందో ఏమో తెలీదు. ఒకరోజు ఉన్నట్టుండి బలహీనత ఆవరించింది. కాళ్లు చేతులు కదల్లేదు. కళ్ల ముందు అల్లరిగా తిరిగిన పిల్లాడు మంచానికే పరిమితమైపోయాడు. ఆస్పత్రుల చుట్టూ తిప్పినా సమస్య ఏమిటో తెలియలేదు. సిటీకి వెళ్లి చూపిస్తే ఆపరేషన్ చేస్తే నయం అవుతుందని, కానీ రూ.25 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు చెప్పారు. వ్యవసాయ కూలీలుగా రోజులు గడుపుతున్న తల్లిదండ్రులకు ఈ ఖర్చు తలకు మించిన భారంగా మారింది. ఇప్పటికే కొడుకు వైద్యం కోసం చాలా అప్పులు చేశారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో దాతల సాయం కోరుతున్నారు. వివరాల్లోకి వెళితే..

జాడ గ్రామానికి చెందిన యాకల శంకరరావు, సీత దంపతుల కుమారుడు గణేష్. బాలుడు స్థానిక పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. ఈ ఏడాది ఏప్రిల్ 10వ తేదీ వరకు అతని జీవితం సాఫీగానే సాగింది. పిల్లాడు చక్కగా ఉండేవాడు. కానీ 10వ తేదీన మధ్యాహ్నం 3 గంటల సమయంలో గణేష్ బడిలో స్పృహ కోల్పోయాడు. చిన్నపాటి జ్వరం కూడా రావడంతో వెంటనే తల్లిదండ్రులు వైద్యుల వద్దకు తీసుకెళ్లారు. సమస్య పెద్దదిగా కనిపించడంతో వెంటనే శ్రీకాకుళం రిమ్స్, రాగోలు జెమ్స్, విజయనగరం ఆస్పత్రికి తీసుకెళ్లి పరీక్షలు చేయించారు. కానీ సమస్య తెలియకపోవడంతో విశాఖ కూడా వెళ్లారు. వ్యాధి అంతుచిక్కడం లేదని, ఆపరేషన్ చేస్తే ఫలితం ఉండొచ్చని వైద్యులు చెప్పారు. చికిత్స కోసం రూ.25 లక్షల వరకు ఖర్చవుతుందని చెప్పారు. దీంతో తల్లిదండ్రుల గుండెల్లో రాయి పడింది. అంతపెద్ద మొత్తం ఎలా ఏర్పాటు చేయాలో తెలీక వారు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇప్పటికే రూ.10 లక్షల వరకు ఖర్చు చేశారు. చికిత్స కోసం డబ్బులు తీసుకురావడం తమకు సాధ్యం కావడం లేదని, దాతలే ఆదుకోవాలని కోరుతున్నారు.

సాయం చేయాలనుకునే వారు 70320 79299 నంబర్‌ను సంప్రదించాలని కోరుతున్నారు.

కూలి డబ్బు చాలడం లేదు..



మాది రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం. గణేష్‌ను కాపాడుకునేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నాం. కూలి డబ్బులు సరిపోవడం లేదు. దాతలు, అధికారులు, ప్రభుత్వం నా బిడ్డను బతికించాలి.

– సీత, బాలుడి తల్లి

అప్పులు చేశాం



నా బిడ్డ ప్రాణాలు నిలబెట్టడానికి రూ.10 లక్షల వరకు అప్పు చేశాం. కానీ ఎవరూ వ్యాధి పేరు కూడా చెప్పలేదు. ఇప్పుడు మా చేతిలో చిల్లిగవ్వలేదు. రోజురోజుకూ బాబు ఆరోగ్యం క్షీణిస్తోంది. అధికారులు, దాతలు ఆదుకోవాలి.

– శంకరరావు, బాలుడి తండ్రి

SRI RAMANUJA JUNIOR COLLEGE
... A Temple For Learning

Admissions open for Long Term NEET-2024 and NEET-2025



NEET-2023 TOPPERS
Prabhav Chakka Marks : 624 / 720 Registation No.230410572224
Aabid Khan Marks: 622 / 720 Registation No.230411609852

- 50% of our students got qualified in NEET 2023
- Two out of Eleven scored 622+
- 4 to join in Category B

SCORED 176/180 in PHYSICS

OUR ACHIEVEMENTS 22% in Medical Colleges

Teaching by 'unarguably' THE BEST FACULTY of VISAKHAPATNAM



Faculty of Zoology, Experience of 45 Years; Sri. S. Sankara Rao, Faculty of Botany, Experience of 43 Years; Sri. N. Rangaji, Faculty of Physics, Experience of 42 Years; N. Srinivasa Rao, M.Sc Chemistry, Experience of 25 Years; Faculty of Chemistry, Experience of 20 Years; Sri. Eswara Rao, Faculty of Physics, Experience of 21 Years

UNIQUE FEATURES
- "Stress-Free" Education
- AC Campus and Hostels for Boys & Girls

Register soon
Limited seats Only

OPENING HOURS : Monday to Saturday : 8:00 am to 8:00 pm Sunday : 9:00 a m to 6:00 Pm

Plot No. 4, Doctors Colony, Peda Waltair, Visakhapatnam
srvm.edu@gmail.com www.sriramanuja.in
98030 89089 89199 35040

క్లుప్తంగా

ఐటీఐలో 503 మందికి ప్రవేశాలు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐ కేంద్రంగా ఈ నెల 14 నుంచి జరుగుతున్న కౌన్సెలింగ్ శనివారంతో ముగిసింది. 2040 మంది దరఖాస్తులు చేసుకోగా కౌన్సెలింగ్‌కు 896 మంది హాజరయ్యారు. విద్యార్థుల మార్కులు, రిజర్వేషన్ ఆధారంగా 503 మందికి ప్రవేశాలు కల్పించారు. త్వరలో రెండో విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ ప్రకటించనున్నారు. కౌన్సెలింగ్ ప్రక్రియను ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్, ప్రవేశాల కన్వీనర్ సుధాకర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి సుధ, ప్రవేశాల కమిటీ సభ్యులు చిట్టి నాగభూషణం, ప్లేస్‌మెంట్ అధికారి కామేశ్వరరావు పర్యవేక్షించారు.

చౌదరి శృతికి డాక్టరేట్



ఏయూ వీసీ నుంచి డాక్టరేట్ పట్టా అందుకుంటున్న చౌదరి శృతి

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లా కేంద్రంలో నివాసముంటున్న చౌదరి శృతి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. బయో టెక్నాలజీ విభాగంలో ఆక్టినోమైసిటీస్ ద్వారా యాంటీబయాటిక్ ప్రోటీఏజ్ తయారీపై చేసిన పరిశోధనలకుగాను శనివారం ఆంధ్ర యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీవీజీడీ ప్రసాద్ రెడ్డి డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శృతిని అభినందించారు. కార్యక్రమంలో లెఫ్టినెంట్ డాక్టర్ నిక్కు మురళి యుగంధర్, ఏపీ ఎన్జీఓ సంఘ రాష్ట్ర సహాధ్యక్షుడు చౌదరి పురుషోత్తమనాయుడు, ఏపీజీఎస్‌టీ ఆఫీసర్స్ ఎంప్లాయిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లిన రమేష్, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చౌదరి రవీంద్ర పాల్గొన్నారు.

పోలీసుల సేవకు పతకాలతో గుర్తింపు

- 2022, 2023లకు గాను రాష్ట్ర అవతరణ దినోత్సవం, ఉగాది సేవా పతకాలు
- నగదు పురస్కారాలు, ప్రశంసాపత్రాలు అందజేసిన ఎస్పీ రాధిక



దిశా డీఎస్పీ వాసుదేవ్‌కు సేవాపతకం అందిస్తున్న ఎస్పీ రాధిక



సేవా పతకాలు అందుకుంటున్న పోలీసులు

శ్రీకాకుళం క్రైమ్ :

పోలీసుల సేవకు పతకాలతో గుర్తింపు లభించింది. జిల్లా పోలీసు శాఖలో ఉత్తమ సేవలందించినవారికి ఎస్పీ జి.ఆర్.రాధిక ఉత్తమ సేవా పతకాలు, నగదు పురస్కారాలు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధుల్లో మంచి సేవలందిస్తే గుర్తింపు ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. 2022 రాష్ట్ర అవతరణ దినోత్సవం, 2023 ఉగాదికి సంబంధించి ఉత్తమ సేవాపతకాలకు ఎంపికైన దిశా డీఎస్పీ ఎస్.వాసుదేవ్, సీఐ డీవీవీ సతీష్‌కుమార్, ఎస్‌ఐ ఆర్.శంకరరావు, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ కె. శేఖరరావు, ఏఆర్ ఎస్‌ఐ ఎం.చిన్నారావు, ఆర్మ్‌డు రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్ వై.నర్సింహులు, టి.రాంబాబు, కానిస్టేబుల్ ఎ.మల్లేశ్వరరావు, బి.అప్పలనాయుడులకు పతకాలు ప్రదానం చేసి అభినందించారు. ఇటీవల గొలుసు దొంగతనాలకు చెందిన 15 కేసుల్లో సకాలంలో నేరస్థులను పట్టుకోవడం, ప్రాపర్టీ రికవరీ చేయడంలో ప్రతిభ కనబర్చిన టెక్కలి సీఐ ఎస్.సూర్యచంద్రమౌళి, సీసీఎస్ ఎస్‌ఐ హరికృష్ణ, మహ్మద్ ఆలీ, హెడ్ కానిస్టేబుల్ కె.మోహన్‌దత్, వెంకట్ సత్యం, ఎం.శ్రీధర్ కుమార్, కానిస్టేబుల్ ఎ.త్రినాథరావు, వి.భూలోకేష్ రావు, బి.లోకనాథం, డి.ఉమామహేష్‌రావులకు నగదు రివార్డులు అందజేశారు.

మహిళా పోలీసులకు జ్ఞాపికలు..

జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులు దిశాయాప్ డౌన్‌లోడ్, అసాంఘిక కార్యకలాపాలపై ముందస్తు సమాచారం, గ్రామస్థాయిలో మహిళలకు అవగాహన, చైతన్యాన్ని తీసుకొచ్చి వివిధ అంశాలపై చక్కని విధులు కనబర్చిన ఎం.శిరీష, శోభన భగు, యు.ఐశ్వర్య, టి.త్రివేణి, ఎస్.గీతప్రియ, మెట్ట జయలక్ష్మి, సీహెచ్ ఆశాలత, ముద్దాడ నాగమణి, ముద్దాడ షణ్ముఖి, చింతపల్లి శిరీష, వైశ్యరాజు స్వాతి, జి.దివ్య, ఎం.శ్రావణి, ధనలక్ష్మి, బొమ్మాళి ఝాన్సీ, డి.లావణ్య, బి.కాశీప్రసన్న, నవుగాన అనూష, లంకా వాసంతి, పతి హైమావతి, పీసా హేమలత, ఎస్.సంధ్య, భానుమతిలకు జ్ఞాపికలు అందజేశారు.

ప్రతిభకు గుర్తింపు

దిశాయాప్ డౌన్‌లోడ్, రహదారి ప్రమాదాల నివారణ, శాంతి భద్రతల పరిరక్షణ, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసేవారిని తనిఖీ చేసి జరిమానా విధించడంలో ప్రతిభ చూపిన కాశీబుగ్గ సీఐ శ్రీనివాసరావు, ఒకటో పట్టణ, శ్రీకాకుళం రూరల్, ఆమదాలవలస, లావేరు, టెక్కలి, కోటబొమ్మాళి, నందిగాం, బారువ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐలు బలివాడ గణేష్; విజయ్‌కుమార్, కృష్ణ, కోటేశ్వర్రావు, రామకృష్ణ, మహ్మద్ ఆలీ, అహ్మద్ ఆలీ, చిరంజీవిలకు ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. విధి నిర్వహణలో అందించిన సేవలను ప్రశంసించారు.

పీఆర్ఏ కోర్సులో ప్రవేశాలకు కౌన్సెలింగ్ నేడు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల సాంకేతిక శిక్షణ కేంద్రం (టీటీడీసీ)లోని స్కిల్ కాలేజీలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఉపాధి శిక్షణల్లో భాగంగా పేషెంట్ రిలేషన్స్ అసోసియేట్ కోర్సుల్లో ప్రవేశానికి ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ డి.వి.విద్యాసాగర్ తెలిపారు. ఈ మేరకు ఎచ్చెర్ల స్కిల్ కాలేజీలో శనివారం వివరాలు వెల్లడించారు. ప్రవేశానికి డిగ్రీ అర్హత కాగా, 100 రోజుల శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న యువతకు రూ.15 వేలు నుంచి రూ.25 వేలు వేతనంతో కార్పొరేట్ ఆస్పత్రుల్లో ప్లేస్‌మెంట్ కల్పించనున్నట్లు వివరించారు. సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్, ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మహిళా, పురుష అభ్యర్థులు అర్హులు కాగా, శిక్షణ కాలంలో యూనిఫాం, వసతి, భోజనంతో కూడిన సౌకర్యాలు, ధ్రువీకరణ పత్రం అందజేయనున్నట్లు వివరించారు. పూర్తి వివరాలకు 9985623025, 9182446325 నంబర్లను సంప్రదించాలని కోరారు.

'జాగ్రత్తలు తీసుకోవాల్సిందే'



తీరంలో మత్స్యకారులకు శిక్షణ ఇస్తున్న శిక్షకులు

వజ్రపుకొత్తూరు: సముద్రంలో చేపల వేట సాగించే మత్స్యకారులు అత్యవసర పరిస్థితుల్లో తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా తమ ప్రాణాలను రక్షించుకోవడంతో పాటు పాటు ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చునని శిక్షణ డైరెక్టర్ భరత్ అన్నారు. మండలంలోని దేవునల్తాడ గ్రామంలో శనివారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మత్స్యకారులకు బేసిక్ లైఫ్ సపోర్టు (బీఎల్ఎస్) అంశంపై నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులు శిక్షణ ఇచ్చారు. దేవునల్తాడ ఆర్బీకే వద్ద 25 మంది మత్స్యకారులకు నేషనల్ ఫిషరీస్ డవలప్‌మెంట్ బోర్డు (ఎన్ఎఫ్‌డీబీ)ఆర్థిక ప్రోత్సాహంతో ఈ శిక్షణ ఇచ్చారు. శిక్షణలో పాల్గొన్నవారికి ఆస్ట్రేలియన్ లైఫ్ సేవింగ్ అకాడమీ సర్టిఫికెట్లను జారీ చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే రోజుకు రూ.300 చొప్పున వారి బ్యాంక్ ఖాతాలో జమ చేస్తున్నట్లు మత్స్యశాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వరదరాజులు, ఎంపీటీసీ సభ్యుడు ఎస్. వెంకన్న, సీనియర్ ట్రైనర్ బాలు, వి.కొండలరావు, వీఎఫ్ఏలు, సాగర మిత్రలు, మత్స్యకార సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల కార్మికులను తొలగించడం తగదు



కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకులాల్లో ఐదేళ్లుగా పనిచేస్తున్న స్వీపింగ్, శానిటేషన్,సెక్యూరిటీ, సూపర్‌వైజర్లను అర్ధాంతరంగా తొలగించడం తగదని శనివారం కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఇఫ్టూ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.గణేష్ మాట్లాడుతూ ఇన్నాళ్లూ కనీస వేతనాలు ఇవ్వకపోయినా, వసతులు కల్పించకపోయినా ఎప్పటికైనా ఉద్యోగం రెగ్యులర్ అవుతుందన్న ఆశతో ఎదురుచూస్తున్న కార్మికులను విద్యార్థులు సంఖ్య బట్టి కుదించడం కార్మిక వ్యతిరేక చర్య అని పేర్కొన్నారు. తక్షణమే తొలగింపు ఆదేశాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతనం డీఆర్‌ఓ మురళీకృష్ణకు వినతపత్రం అందజేశారు. కార్యక్రమంలో పలువురు కార్మికులు పాల్గొన్నారు.

నేర నిర్ధారణలో స్థల పరిశీలన కీలకం



మాట్లాడుతున్న మెట్ట మల్లేశ్వరరావు

శ్రీకాకుళం పాతబస్టాండ్: నేర నిర్ధారణలో స్థల పరిశీలన ఎంతో అవసరమని జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, ఎస్సీ, ఎస్టీ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెట్ట మల్లేశ్వరరావు అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలోని ప్రాసిక్యూషన్ కార్యాలయంలో శనివారం జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరం జరిగిన స్థలానికి పీపీలు వెళ్తే కోర్టు విచారణలో ఉపయోగపడుతుందని చెప్పారు.

సమావేశంలో జిల్లా కుటుంబ న్యాయస్థానం పబ్లిక్ క్యూటర్ వాన కృష్ణచంద్, సీనియర్ అదనపు పీపీలు తంగి శివప్రసాదరావు, కె.ఆఫీసు నాయుడు, కె.తిరుమలరావు, పి.వి.రమణమూర్తి, సీహెచ్.శ్రీకాంత్, కె.శంకరరావు, ఉషాకిరణ్, ఉషారాణి, ఎస్సై ప్రవల్లిక, రామారావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో వాహనాల వేలం

శ్రీకాకుళం పాతబస్టాండ్: కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో రెవెన్యూ శాఖకు చెందిన పాత వాహనాలను శనివారం వేలం వేశారు. కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి పి. మురళీకృష్ణ తొమ్మిది వాహనాలకు వేలం వేయగా సుమారు రూ.2.5 లక్షల వరకు ఆదాయం వచ్చింది. వీటిని వేలంపాటదారులకు శనివారం అప్పగించారు. కార్యక్రమంలో ఏఓ రాజేశ్వరరావు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, ఆర్టీవో అధికారులు పాల్గొన్నారు.

రాయితీపై బిందు సేద్యం పరికరాలు



ఎచ్చెర్లలో బిందుసేద్యం యూనిట్ పరిశీలిస్తున్న సూక్ష్మనీటి పారుదల పథకం ప్రాజెక్టు డైరెక్టర్ రెడ్డి శ్రీనివాసరావు

ఎచ్చెర్ల క్యాంపస్: రైతులకు రాయితీపై బిందుసేద్యం పరికరాలు అందజేయనున్నట్లు సూక్ష్మనీటి పారుదల పథకం ప్రాజెక్టు డైరెక్టర్, ఎచ్చెర్ల మండల ప్రత్యేకాధికారి రెడ్డి శ్రీనివాసరావు చెప్పారు. ఎచ్చెర్లలో బిందు సేద్యం వ్యవసాయ క్షేత్రాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2023–24 ఆర్థిక సంవత్సరంలో 800 హెక్టార్లలో బిందు, తుంపర సేద్యం అమలు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఆర్‌బీకేలు, ఉద్యావన కార్యాలయాల్లో ఆసక్తి గల రైతుల పేర్లు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలకు వీహెచ్‌ఏ, వీఏఏ, వీఎస్‌ఏలను సంప్రదించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం క్షేత్ర స్థాయి సిబ్బంది పరిశీలించి అంచనాలు రూపొందిస్తారని, రైతు చెల్లించాల్సిన వాటా ఫోన్‌కు మెసేజ్ వస్తుందని తెలిపారు. అనంతరం కలెక్టర్ అనుమతితో పరికరాలు అందజేస్తామని వివరించారు. రైతుల పొలాల్లో ట్రెంచ్‌లు వేసి మైక్రో ఇరిగేషన్ కంపెనీలు పరికరాలు అమర్చి వినియోగంపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. ఐదు ఎకరాలలోపు రైతులకు 90 శాతం రాయితీపై రూ.2.18 లక్షల అంచనా వ్యయం మించకుండా బిందు సేద్యం పరికరాలను అందజేస్తామన్నారు. ఐదు ఎకరాలు దాటిన రైతులకు 50 శాతం రాయితీపై రూ.3.10 లక్షల అంచనా వ్యయం మించకుండా పరికరాలు అందజేస్తామని చెప్పారు. రైతులు సాగునీటి సౌకర్యం వసతి కలిగి ఉండాలని, విద్యుత్ మోటార్, డీజిల్ ఇంజిన్లు అందుబాటులో ఉండాలన్నారు. తుంపర సేద్యం పరికరాలను ఐదు ఎకరాల లోపు రైతులకు 55 శాతం రాయితీపై, ఐదేళ్లు దాటిన రైతులకు 45 శాతం రాయతీపై అందజేస్తామని వివరించారు. బిందు, తుంపర సేద్యం వల్ల నీటి నిర్వహణ తగ్గుతుందని, విద్యుత్, డీజిల్ వినియోగం తగ్గుతుందని, కలుపు నియంత్రణ సాధ్యమవుతుందని, ఎరువుల వినియోగం మెరుగ్గా ఉండటంతో పాటు, పంటలు మెరుగ్గా ఉంటాయని చెప్పారు. రైతులకు పంటల యాజమాన్య ఖర్చులు 30 నుంచి 40 శాతం తగ్గుతాయని వివరించారు. ప్రభుత్వ రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మంత్రి ధర్మానను కలిసిన ఏపీ ఎన్జీఓ నేతలు



మంత్రి ధర్మానను సత్కరిస్తున్న ఏపీఎన్జీఓ సంఘ నాయకులు

శ్రీకాకుళం రూరల్:

రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావును ఏపీ ఎన్జీఓ సంఘ రాష్ట్ర సహాధ్యక్షుడు చౌదరి పురుషోత్తంనాయుడు ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు శనివారం పెదపాడులోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల క్యాబినేట్‌లో ఉద్యోగులపట్ల రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఊరటనిచ్చాయని కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధానంగా కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, వైద్య ఉద్యోగులకు 010 పద్దు కింద జీతాలు చెల్లింపు పట్ల హర్షం ప్రకటించారు. ప్రజలకు సత్వర సేవలందించడంలో ముందంజలో ఉంటామని ఉద్యోగులు తెలిపారు. అనంతరం మంత్రిని ఉద్యోగ సంఘ నేతలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు హనుమంతు సాయిరాం, చల్లా శ్రీనివాసరావు, వాణిజ్య పన్నులశాఖ డివిజన్ అధ్యక్షుడు రాయి వేణు, గోపాల్, కంఠ జయరావు, బడగల పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

మెళియాపుట్టి: గ్రానైట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. ఎస్‌ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం .. అసోం రాష్ట్రం ఉదయగిరి జిల్లా దలకటి గ్రామానికి చెందిన సంజిత్ చత్రి(40) మరో ఏడుగురితో కలిసి నాలుగు రోజుల క్రితం మెళియాపుట్టి మండలం దీనబంధుపురం గ్రామ సమీపంలో ఉన్న శ్యామ్ గ్రానైట్ ఫ్యాక్టరీకి పనిచేయడానికి వచ్చాడు. శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో తలనొప్పి వస్తుందని తోటి కూలీలతో చెప్పాడు. గదికి వెళ్లి విశ్రాంతి తీసుకోవాలని పంపించేసి మిగిలిన వారు పనిచేసుకున్నారు. పని ముగించుకుని గదికి వచ్చేసరికి చత్రి కనిపించకపోవడంతో వెతికారు. చీకటి పడటంతో ఆచూకీ తెలియలేదు. శనివారం మధ్యాహ్నం ఫ్యాక్టరీకి 300 మీటర్ల దూరంలో చటిత్ర మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి ఎస్‌ఐ చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24కి. 10గ్రా.)	59,670–00
బంగారం(22కి. 10గ్రా.)	54,700–00
వెండి (కిలో)	77,500–00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)	
విశాఖపట్నం	రూ. 550.00
విజయనగరం	రూ.554.00
శ్రీకాకుళం	రూ.554.00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹160	₹275	₹ 295

ఫాదర్స్ డే శుభాకాంక్షలు
ఇంటర్ పాస్ అయిన వారికి B.Sc./ డిప్లమో పారా మెడికల్ నర్సింగ్, BPT, GNM
ఇంటర్ ఫెయిల్ అయినవారికి OT అసిస్టెంట్, GDA కోర్సులు కలవు
Bollineni Medskills
GEMS HOSPITAL CAMPUS
Ragolu, Srikakulam
Ph: 7995013422, 7680945357

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రాజపురం బ్రాంచ్, కవిటి మండలం-532322.
ఫోన్ : 08947-236137. ఇ-మెయిల్ : ubin0809357@unionbankofindia.bank

స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1) ప్రకారం నోటీసు (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) నందలి రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రాజపురం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు తేది.13.12.2022న డిమాండ్ నోటీసు జారీ చేయటమైనది. ఋణగ్రహీతలు : 1) శ్రీ ఈగల బాలకృష్ణ, తండ్రి. ఈగల నారాయుడు, 2వ లేన్, సహలాలపుట్టుగ, సవాసనపుట్టుగ, కవిటి మండలం-532322, శ్రీకాకుళం జిల్లా, ఆం.ప్ర. 2) శ్రీ లంద చంద్రమణి, తండ్రి. చంద్రమని, ఎస్.ఆర్.సి.పురం, ఎమ్.ఆర్.ఓ. ఆఫీస్ పోస్ట్/మండలం దగ్గర, కంచిలి, శ్రీకాకుళం జిల్లా, ఆం.ప్ర-532290 వారిని నోటీసులో తెలియజేయబడిన రూ.4,23,280/- (అక్షరాల నాలుగు లక్షల ఇరవై మూడు వేల రెండు వందల ఎనభై రూపాయలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవల్సినదిగా కోరడమైనది.

ఋణగ్రహీతలు సదరు మొత్తమును తిరిగి చెల్లించక విఫలమైనందున సదరు 8వ రూల్‌తో చదవబడే సదరు చట్టంలో సెక్షన్ 13(4) క్రింద దిగువ సంతకందారు తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని తేది.13.06.2023 న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయటమైనది.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన తేది.30.01.2023 నాటికి రూ.4,23,280/- (అక్షరాల నాలుగు లక్షల ఇరవై మూడు వేల రెండు వందల ఎనభై రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ, ఇతర ఖర్చులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రాజపురం బ్రాంచి వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

ఆం.ప్ర-532322, శ్రీకాకుళం జిల్లా, కవిటి మండలం, లండరిపుట్టుగ పంచాయితీ, సవాసనపుట్టుగ ఈస్ట్, సిలగాం మధుర, ఓవర్ సర్వే నెం.202/3బి (202/3) వద్ద గల 128.88 చ॥గ॥లు విస్తీర్ణంలోని నివాసయోగ్యమైన భూమి మరియు భవనం శ్రీ ఈగల బాలకృష్ణ, తండ్రి. ఇ. నారాయుడు గారి పేరున ఉన్నది. హద్దులు : ఉత్తరం : ఈగల నారాయుడు గారి స్థలం, దక్షిణం : రోడ్డు, తూర్పు : ఈగల నారాయుడు గారి స్థలం, పడమర : నార్తు లచ్చయ్య గారి స్థలం.

తేది : 17.06.2023
స్థలం : రాజపురం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

భగవంతుని అత్యుత్తమ బహుమతి నాన్న..
- డా॥ రమణమూర్తి టి.
చీఫ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ & కీ హోల్ సర్జరీ స్పెషలిస్ట్, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్

అమ్మ ప్రాణం పోసి జీవమిస్తే ఆ ప్రాణానికి వ్యక్తిత్వాన్ని నేర్పి ఈ ప్రపంచాన్ని పరిచయం చేసే తొలి గురువు నాన్న. మనలో ఆనందాన్ని నింపి.. అల్లారుముద్దుగా పెంచి.. మనలోని లోపాలను సరిచేస్తూ.. మన భవితకు పునాదులు వేస్తూ.. మన గమ్యానికి దారి చూపేది నాన్న. మనం తినే తిండి.. కట్టుకునే బట్ట.. చదివే చదువు.. తనవల్లే వచ్చాయని ఒక్క రోజు కూడా భావించని ప్రత్యక్ష దైవమే నాన్న. గెలిచినప్పుడు ఆనందంగా పది మందికి చెప్పుకుని, ఓడినప్పుడు మన భుజం తట్టి గెలుస్తావులే అని దగ్గరికి తీసుకునే వ్యక్తి నాన్న ఒక్కడే. జీవితంలో ఎప్పుడు ధైర్యాన్ని కోల్పోయినాసరే గుర్తుకి వచ్చేది నాన్న. నాన్న చూపిన బాటలో విజయం ఉంటుందో లేదో తెలియదు కానీ అపజయం మాత్రం ఉండదు. భగవంతుని నుండి మనం పొందిన అత్యుత్తమ బహుమతులలో ఒక బహుమతి పేరు నాన్న. అందుకే ప్రతి ఏడాది జూన్ మూడవ ఆదివారాన్ని పితృదినోత్సవంగా జరుపుకుంటున్నాము. చాలా మంది పురుషులతో పాటు స్త్రీలు, ముఖ్యంగా వృద్ధులు పని వత్తిడి, వయసు రీత్యా, వివిధ కారణాలతో ఆర్థరైటిస్ (కీళ్ళ నొప్పులు)తో బాధపడుతున్నారు. వారికి రోబోటిక్ అసిస్టెడ్ కీళ్ళమార్పిడి చికిత్స ద్వారా ఉపశమనం కలుగజేయవచ్చును.
రోబోటిక్ అసిస్టెడ్ కీళ్ళ మార్పిడి వల్ల కలిగే ఉపయోగాలు : 1) కస్టమైజ్డ్ ప్లానింగ్, 2) రోబోటిక్ ప్రెసిషన్, 3) కాన్సిస్టెంట్ పెర్ఫార్మెన్స్.
ఆర్థరైటిస్ అంటే ఏమిటి? రెండు ఎముకలు కలిసి కీళ్ళు తయారవుతాయి. ఎముక చివరి భాగంలో తెల్లని మృధులాస్థి (కార్టిలేజ్) వలన నొప్పి లేకుండా నడవడం సాధ్యమవుతుంది. వయసు వలన, జాయింట్ గాయాల వలన, రుమేటిక్ ప్రాబ్లమ్ వలన ఈ కార్టిలేజ్ అరగడాన్ని ఆర్థరైటిస్ అంటారు.
మోకాళ్ళ అరుగుదల నివారణ మార్గాలేమిటి? శరీర బరువు నియంత్రించుట, మంచి ఆహారం తీసుకోవడం, క్రమ పద్ధతిలో ఫిజియోథెరపి చేయడం.
ఆర్థరైటిస్ లక్షణాలు ఏమిటి? నొప్పి, వాపు, రాపిడి వలన శబ్దాలు, మెట్లు ఎక్కలేకపోవుట, క్రింద కూర్చోలేకపోవడం.
ఆర్థరైటిస్ అందరికీ వస్తుందా? జన్యుపరంగా, వయస్సు, జీవన విధానం మీద ఆధారపడి ఉంటుంది.
ఆర్థరైటిస్‌ను నివారించవచ్చా? పూర్తిగా రాకుండా నివారించలేము. కానీ కొంత వరకు వ్యాధి లక్షణాలు రాకుండా కొన్ని ఏళ్ల పొడిగించవచ్చు.
కీళ్ల మార్పిడి పనిచేస్తుందా? చక్కగా పనిచేస్తుంది. ప్రపంచంలో కొన్ని వందల వేలాదిమంది ఈ ఆపరేషన్ ద్వారా శాశ్వతంగా నొప్పిలేకుండా నిటారుగా నడవగలుగుతున్నారు.
సర్జరీకి ఎంత సమయం పడుతుంది? సుమారు 2 గంటలు.
ఎన్నేళ్లవరకు ఈ ఆపరేషన్ ఉపయోగపడుతుంది? సుమారుగా 20 సం॥లు
రెండింటికీ ఒకేసారి కీళ్ళ మార్పిడి ఎందుకు? తక్కువ ఖర్చు, త్వరగా కోలుకోవచ్చు.
తగిన సౌకర్యాలు భారతదేశంలో లభించవేమో? అన్ని సౌకర్యాలు మన వైజాగ్‌లోనే మన సెంటర్ వద్దే లభిస్తున్నాయి. కంప్యూటర్ నావిగేషన్‌తోపాటు ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి రోబోటిక్ కీళ్ల మార్పిడి ఇక్కడే జరుగును.

Q1 Hospitals HEALTH CITY - VIZAG Centre for Excellence in Joint Replacement Surgeries



డా॥ రమణమూర్తి టి.
MS (Ortho) NIMS, FRAS (Germany)
Chief Joint Replacement & Keyhole Surgery Specialist, Consultant Orthopedic Surgeon

ఏమైనా సమస్యలు ఉంటాయా? ఇన్ఫెక్షన్, డి.వి.టి. వంటివి రావచ్చును.
ఆపరేషన్ తరువాత ? 2వ రోజు నుండి నడక ప్రారంభించవచ్చును. క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయాలి. 3 రోజుల్లో ఇంటికి వెళ్లిపోవచ్చు. కుట్లు 15 రోజులు తరువాత విప్పబడతాయి. పేషెంట్ వాహనాలు నడుపవచ్చును, విదేశాలు ప్రయాణించవచ్చును.
కీళ్ళమార్పిడి చికిత్స Q1 హాస్పిటల్‌లో మాత్రమే ఎందుకు చేసుకోవాలి?
- కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సలలో ప్రసిద్ధిగాంచిన డా॥ రమణమూర్తి టి. గారి నేతృత్వంలో అత్యంత అనుభవజ్ఞులు, నిపుణులైన వైద్యుల బృందం మరియు సిబ్బంది ఉన్నారు.
- ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సెంటర్.
- కీళ్ళ మార్పిడికి ప్రత్యేకించి Q1 హాస్పిటల్ నందు ప్రపంచ స్థాయి అడ్వాన్స్‌డ్ లామినర్ ఫ్లో ఆపరేషన్ థియేటర్లు కలవు.
- ప్రపంచ దేశాలలో లభించే ప్రతి కృత్రిమ జాయింట్ (Implant) Q1 హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నవి.
- కీళ్ళ వ్యాధులను నిర్ధారించే అన్ని రకాల రేడియాలజి సదుపాయాలు కలవు.
మన డాక్టర్ రమణమూర్తి టి. గారి గురించి..
- ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్టమొదటిసారిగా రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సెంటర్‌ను మరియు కంప్యూటర్ నావిగేషన్ టెక్నాలజీని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన డాక్టర్.
- అత్యధిక సంఖ్యలో కీళ్ళమార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తూ గత 20 సం॥లలో 20 వేలకి పైగా విజయవంతంగా మోకాళ్ళ మార్పిడి చేసిన ఘనత.
- జాయింట్ రీప్లేస్‌మెంట్ & ఆర్థోస్కోపిక్ ఫెలోషిప్ - విర్‌చౌ యూనివర్సిటీ- బెర్లిన్ - జర్మనీ.
- నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, హైదరాబాద్ నందు ఆర్థోపెడిక్ పోస్ట్‌గ్రాడ్యుయేషన్, ఆంధ్రా మెడికల్ కాలేజీలో MBBS.
- అన్ని రకముల జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలు (Knee, Hip, Shoulder, Elbow) మరియు Complex Trauma చేయు నైపుణ్యత.
- ఆర్థోస్కోపి (కీ-హోల్ జాయింట్ సర్జరీ) ద్వారా లిగమెంట్ రీకన్‌స్ట్రక్షన్ & మెనిస్కస్ రిపేర్.
- అకాడెమిక్ ఎక్సలెన్స్ - రాష్ట్ర & జాతీయ స్థాయిలో అనేక ఉత్తమ ర్యాంకులు.
అపాయింట్‌మెంట్ కోసం : 0891-2868686, 9966700002 ADVT



మీ ప్రతిభకు ఫలితం...
నెలకు 15,000 + అదనపు ఆదాయం
మీరు చేయవలసిందల్లా... మన తెలుగు ప్రజల పక్షాన పోరాడుతూ... ప్రజల హృదయాలలో నిలిచిన మన సాక్షి దిన పత్రికకు చందాదారులను చేర్పించడమే...
మీ ఊరి దగ్గరలోనే ఉంటూ... మీ వాక్చాతుర్యం, ప్రతిభత వేతనంతో పాటుగా అదనపు ఆదాయం... సంపాదించండి...
ఆసక్తి కలిగిన యువతీ, యువకులకు ఆహ్వానం
అర్హతలు:
- SSC ఉత్తీర్ణులై ఉండాలి
- వయస్సు 19 - 35 ఏళ్ల మధ్య ఉండాలి
ఇంటర్వ్యూ : తేది. 19-06-2023 సోమవారం ఉదయం 10 నుండి 4 గం॥ల వరకు.
సంప్రదించవలసిన చిరునామా:
శ్రీకాకుళం: CMR షాపింగ్‌మాల్ ప్రక్కన, వీనస్ ఆప్టికల్స్ మేడపైన, పాలకొండ రోడ్డు, శ్రీకాకుళం . సెల్ : 9705444216, 7997958392
పలాస: మహాత్మాగాంధీ కాంప్లెక్స్, షాప్ నెం.47, బస్టాండ్ కాశీబుగ్గ - పలాస. సెల్ : 9705444216, 7981894874
SAKSHI MEDIA GROUP www.sakshi.com

సాక్షి సండే క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
■ పైడి భీమవరం సిటీ హైవేని ఆనుకొని 20 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ భూమాత వారి SUDA అప్రూవడ్ కలిగిన భూమి శ్రీ లేఅవుట్‌లో ప్లాట్స్ అమ్మకమునకు 80% లోన్‌తో కలవు. ఫోన్ : 89853 65159 [V-6161]

TO-LET
■ శ్రీకాకుళం టౌన్ RTC కాంప్లెక్ దగ్గరలో పాలకొండ రోడ్డు KVR ట్రావెల్స్ ప్రక్క లైను 2000 SFT గల II ఫ్లోర్ బిల్డింగ్ (కాలేజీలకు, ప్లేస్కూల్స్, ఆఫీసులకు, కంప్యూటర్ సెంటర్స్, క్లినిక్‌లకు, కోచింగ్ సెంటర్స్‌కు) అద్దెకు ఇవ్వబడును. సం॥ప్ర॥ సెల్: 9490564635 [S-771021]

FLAT FOR SALE
■ 3 BHK W/F Flat For Sale. 1425 Sft, Yendada Gated Fully Furnished, Puja Room, A/C Gym, Swimmingpool, Walking Track, Children Park, CC Camara Extra. Indude all Sft Rs.5,850/-. Ph: 77320 78736 [V- 794550]

LAND FOR SALE
■ For Sale 163 Acres Single-bit Prime Land, Clear Title, Road-Facing, Close to Vijayawada - Nagpur Express way, Excellent Environment for Living, Business and Agriculture, High Iron Soil. Nawabpet (V), Chityala (M), Bhupalpally (D), Contact: 7675868777, 7207314277, info@amodagroup.com [HA-26811]

BUSINESS OFFER
■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్:9310515624, 8800496710. [DA-37247]
■ ప్రముఖ కంపెనీలో పని చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 9034424384 [H-189201]

WANTED
■ Male/Female Degree Holders MS Office knowledge, work at SRIKAKULAM. Contact : Vijay Constructions & Consultants, G.T.Road, Srikakulam. 9849216416 [S- 1201522]
■ ప్రముఖ విద్యాసంస్థ కొరకు తెలుగు చక్కగా మాట్లాడగల మహిళలు Tele Callers కావలెను. (శ్రీకాకుళం లోకల్ వాళ్ళకి ప్రాధాన్యత) Contact 9533668457 [S- 1201523]
■ యూరప్‌లో అందరికి జాబ్స్ అన్ని రకాల పనులు ఉద్యోగాలు కలవు. ఆడ మరియు మగవారికి, వయస్సు 20-50, 10thపాస్/ ఫెయిల్, అడ్వాన్స్ కట్టక్కరలేదు. అగ్రిమెంట్ ఇవ్వబడును. మీరు యూరప్‌లో పని చెయ్యాలనుకుంటే సంప్ర: 8019520131 [G.6934]
■ ప్రముఖ TV Channel నందు జిల్లాల వారిగా పనిచేయుటకు Marketing Executives, Reporters, Editiors, Anchors & Writers కావలెను. ఫోన్: 87904 71707, 0891-3527197 [V- 794467]
■ విశాఖపట్నంలో ప్రముఖ ఓల్డేజ్ హోమ్‌కి వృద్ధులకు సేవ చేయుటకు 24 గంటలు ఆడ/మగ & వంట మనిషి (స్త్రీ) కావలెను. ఉచిత భోజనం & వసతి ఇవ్వబడును. ఫోన్: 99899 93756 [V-799]
■ చెన్నై అసురన్ సోపు, డిటర్జెంట్ పౌడర్ అన్ని రకాల లిక్విడ్లను ఏ.పి.& తెలంగాణ వ్యాప్తంగా విక్రయించడానికి ఏరియాల వారిగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. 73965 77077. [T-149]
■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీ/పు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్‌బాయ్స్, నర్సులు, వంటవారు.RMP. Dr. Q.5th- Degree, 10-30 వేలు జీతం, భోజనం+రూం ఫ్రీ, Hyd. 7993583999 [HA-308]
■ షిర్డిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, ఆయాలు, భార్యా-భర్తలు, డ్రైవర్స్,సాయి మందిరములో పూజారి కావలెను. ఫోన్ : 9391036931, 9246585901. [HA-11235]
■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788703]
■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవచేయుటకు Exp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 28,000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ఫోన్ : 9966568882, 9963489661. [HA-307]
■ లేపాక్షి హెల్త్ కేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం, జీ: 18K. ఏజెంట్ కమీషన్. 6K ఫోన్ : 9840400073. [HA-294]
■ బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు 10th to డిగ్రీ చదివిన ఫ్రెషర్స్ Female కంప్యూటర్ ఆపరేటర్స్, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ ప్రాసెసింగ్ మేనేజర్స్ కావలెను. ఫోన్: 93938 98904 [V-794566]
■ WANTED Medical Sales Representives Age: 20-26 Y, Qua: Any Degree 100% Field Job Byk must. Sal:15000+ TA+DA, Siva Priya Medical Agencies OPP: Womens College SRKM, 9392394603. [C.785868]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.